

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 9 | డిసెంబర్ | 2025 | పేజీలు : 18





# గెలుపు కోసం స్థాయికి మించి వాగ్దానాలు




సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్: పంచాయతీ ఎన్నికల ప్రచారం రెండో, మూడవ విడత ఊపం దుకుంది. మొదటి విడత ప్రచారం నేటి ఉద యం 11 గంటలకు ముగియడంతో రెండో , మూడవ విడతలో పంచాయతీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అభ్యర్థు లు స్థాయికి మించి వాగ్దానాలు చేస్తున్నారు. గెలిపిస్తే చేసే పనులు వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో ఓటర్ల పై హామీల వర్షం కురిపిస్తున్నారు. పలువురు అభ్యర్థులు ఇస్తున్న హామీలు స్థాయికి మించి ఉంటుం డడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీ లకు వచ్చేనిధులు, గ్రామంలో ఇంటి పన్నులు , ఇతర ఆదాయ వనరులు ఏ మేరకు ఉంటాయో కనీస మిగతా 2లో..



అవినీతి రహిత సమాజమే

## మనందరి లక్ష్యం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




2 లో

## ప్రచారం నేడు ఉదయం 11 గంటలకు నిలిపివేయాలి


3లో.

ఎంసీసీ నోడల్ అధికారి వేంకటేశ్వర్ రావు

## వరంగల్ విద్యాభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



2 లో

## గెలుపు కోసం...

# స్థాయికి మించి వాగ్దానాలు

మొదటి పేజీ తరువాయి..

అవగాహన లేకుండానే కొందరు పెద్ద పెద్ద హామిలతో పత్రాలు ముద్రించి పంచుతున్నారు. మరి కొందరు అభ్యర్థులు బాండ్ పేపరు పై హామిలు వాసి ఓటర్లకు పంచుతున్నారు. మరి కొందరు అభ్యర్థులు సొంత డబ్బులతో ప్రజలకు చేసే సేవల గురించి చెబుతున్నారు. అయితే అభ్యర్థులు చేస్తున్న వాగ్దానాలు, ఇస్తున్న హామిలను చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. అయితే రాజకీయాల పై అవగాహన లేని మరి కొందరు ఓటర్ల ను మచ్చిక చేసుకు నేం దుకు వారి ఇళ్ల కు వెళ్లి వాగ్దానాలు చేస్తూ మద్దతు కోరుతున్నా రు. అలాగే ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని మరి కొందరు భరోసా ఇస్తున్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారం అభ్య ర్థులు ఇస్తున్న హామీలు, కురిపిస్తున్న వరాలను చూస్తుంటే సార్వ త్రికఎన్నికలను తలపిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### స్థాయికి మించి...

పల్లెపోరు సార్వత్రిక ఎన్నికలను తలపిస్తోంది. గెలుపు కోసం పలువురు అభ్యర్థులు రకరకాల హామీలు ఇస్తున్నారు. ఓ అభ్యర్థి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, అంగన్ వాడి సెంటర్ కోసం 2 గుంటల భూమి ఇస్తానని, మరో అభ్యర్థి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉచితంగా నీటిని అందిస్తానని తెలిపారు. మరో అభ్యర్థి దేవాలయాలను నిర్మిస్తామని పేర్కొన్నారు. మరో అభ్యర్థి తనను గెలిపిస్తే అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు అందరి ఇంటి పన్ను చెల్లిస్తానని, మరో అభ్యర్థి ఇంటింటికి ఫ్రీ వైపే, టీవీ ఛానల్స్ ఐదేళ్లు పాటు ఫ్రీగా అందిస్తానని తెలిపారు. మరో అభ్యర్థి గ్రామంలో ఎవరైనా చనిపోతే 5వేలు ఇస్తానని వాగ్దానం చేశారు. ఇంకో గ్రామంలో యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేసి అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతానని చెబుతున్నారు. మరి కొందరు కుల సంఘాల ఓట్ల కు గాలం వేసేందుకు సంఘాల పెద్ద మనుషులతో సమావేశమై వారు కోరినదల్లా చేయిస్తామంటున్నారు. కొన్ని చోట్ల అభ్యర్థులు ఎవరొచ్చినా సరే మీకు మా మద్దతు అని చెప్పి ఎంత వస్తే అంత తీసుకుంటున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం




హనుమకొండ, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడం మన అందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని. భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ డి. ఎస్పీ సాంబయ్య. ఇన్స్ స్పెక్టర్ రాజు , ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ విద్యాభివృద్ధిపై లోక్ సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో విద్యారంగ అభివృద్ధి, పాఠశాలల అప్గ్రేడేషన్, ఉన్నత విద్య, సౌకర్యాలు, ఎస్సీ ,ఎస్టీ విద్యార్థుల స్కాలర్షిప్ల అమలుపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్ సభలో సమాధానం ఇచ్చారు.కాకతీయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి రుస పథకం కింద 50 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిధులతో పరిశోధన కేంద్రాలు, ఇన్నోవేషన్ ప్రాజెక్టులు, యువతకు మార్గదర్శకంగా నిలిచే ఎంట్రప్రెన్యూర్షిప్ హబ్లు ఏర్పాటు చేయబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎం పథకం కింద 56 కోట్లు కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండలోని కాకతీయ పురుషుల డిగ్రీ కళాశాల, వడ్డేపల్లిలోని పింగళి మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో హాస్టల్లు, తరగతి గదులు, ప్రాథమిక సౌకర్యాలు మెరుగుపరచబడతాయన్నారు. పాఠశాలల విషయంలో, వరంగల్ జిల్లాలోని 16 పాఠశాలలను పీఎం సిరి పథకం కింద ఎంపిక చేసినట్లు మంత్రి ప్రకటించారు. ఇవి ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబడతాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈ సంవత్సరం తెలంగాణలో రూ.38 కోట్లకు పైగా స్కాలర్షిప్లు ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో వరంగల్కు 144 మంది విద్యార్థులకు రూ.0.31 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అదనంగా పీఎం అజయ్ పథకం కింద కాకతీయ విశ్వవిద్యాలయంలో 450 సీట్ల సామర్థ్యం గల రెండు హాస్టళ్లకు రూ.9 కోట్లు ఆమోదించబడినట్లు మంత్రి వివరించారు. అయితే, 2023–24లో వరంగల్ జిల్లాలో సెకండరీ స్థాయిలో 22.45 శాతం మంది విద్యార్థులు చదువు మధ్యలోనే మానేయడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నదని ఎంపీ డా. కావ్య



పేర్కొన్నారు. విద్యార్థులు స్కూల్ వదిలిపెట్టకుండా ఉండేందుకు విద్యాశాఖ మరింత శ్రద్ధతో చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. దేశ అభివృద్ధికి అసలైన పునాది విద్యారంగమే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. విద్యారంగాన్ని బలపరిస్తేనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వరంగల్ జిల్లాలో పాఠశాలల అభివృద్ధి, డ్రాపౌట్ల తగ్గింపు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రోత్సాహంపై కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# సర్పంచులను, వార్డు మెంబర్స్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

పరకాల ,డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: సర్పంచ్ ,వార్డు మెంబర్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దుంపేట నాగరాజు ఆధ్వర్యంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయపాల్ రెడ్డిలు హాజరైనారు. సమావేశంలో పరకాల మండలం పరిధిలోని గ్రామాలకు






సంబంధించి జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేసే సర్పంచ్, వార్డ్ సభ్యుల అభ్యర్థులను ఘన విజయం సాధించడానికి సమగ్ర వ్యూహం రూపొందించారు. ప్రతి గ్రామంలో పార్టీ శక్తిని మరింత బలోపేతం చేస్తూ, అధిక మెజార్టీతో గెలుపు సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ కుంకుమేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి , మాజీ కౌన్సిలర్లు అడప రాము, దామర మొగిలి , పిఎసిఎస్ డైరెక్టర్ పంజగిరి శీను, మహిళా నాయకురాలు గంట కళావతి, సాంబరాజు జ్యోతి, బిఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిషనర్ పరిధిలో కొనసాగుతున్న ఆకస్మిక తనిఖీలు

### తనిఖీల్లో పాల్గొన్న వరంగల్ సీపీ

హనుమకొండ, డిసెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీలను దిగ్బంధం చేసి





ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. అనుమానిత వ్యక్తుల వాహనాలు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు.



# ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### ఊరట్టం జీపీ లో ఇంటి ఇంటికి ప్రచారం చేసిన అభ్యర్థి గొంది సరిత

తాడ్వాయి డిసెంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గొంది సరితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ గెలుపు కోసం జోరుగా ప్రచారం చేశారు.ఊరట్టం ,కన్నెపల్లి, కొత్తూరు, అమరావతి కాలనీ లలో సుమారుగా





100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటి ఇంటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి గా గొంది సరిత గెలుపు కోసం ప్రచారం చేశారు. ఇంటి ఇంటి కి ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫ్రీ కరెంటు, ఫ్రీ బస్సు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ళు రైతు భరోసా మొదలైన పథకాలు ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు చెర్ప రవీందర్, గజ్జెల ప్రసాద్, బోడెబోయిన సమ్మయ్య, రాజయ్య, కిరణ్,రంజిత్ లింగారావ్,చంద్రశేఖర్, వీరమోహన్ రావు రాజశేఖర్, నేతాజీ పులి గోపాల్ గజ్జెల స్వామి లక్ష్మన్, జంపన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

### సోషల్ మీడియాలో రెచ్చ గొట్టే పోస్టులు పెడితే కేసు నమోదు

### గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్

గీసుగొండ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) : అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులకు,పలు పార్టీ నాయకులకు సీఐ పలు సూచనలు చేశారు.జాతి,మతం,కులం,ప్రాంతం ఆధారంగా ఓటు వేయమని లేదా వేయకూడదని ఎవరిని కోరవద్దని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా ,శాంతియుతంగా జరగడానికి ఏర్పాట్లుపూర్తి చేశామని తెలిపారు.ప్రజల్లోనమ్మకం పెంపొందించడం, శాంతిభ ద్రత పరిస్థితులను పర్యవేక్షించడం,ఎన్నికల సమయం లో అసాంఘిక,అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదన్నారు. డబ్బు, మ ద్యం, బహుమతుల ద్వారా ఓటర్లను



ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేవా లయాలు, మసీదులు, చర్చిల వంటి పూజాస్థలాలను ఎన్నికల ప్రచారం కోసం వేదికలుగా ఉపయోగించరాదన్నారు. ఎన్నికల చట్టం ప్రకారం కులం మతం ఆధారంగా ఓట్లు కోరడం లేదా మత చిహ్నాలను ఉపయోగించడం ఓటు వేయమని అడగడం నేరమని తెలిపారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే ఐటీ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇతర అభ్యర్థుల పార్టీల ప్రచార సామాగ్రి లేదా పోస్టర్లు తొలగించడం,ధ్వంసం చేయొద్దని అన్నారు.ఏదైనా అనుమానస్పద కదలికలు కనిపిస్తే గీసుకొండ పోలీస్ స్టేషన్ హెల్ప్లైన్ 8712585240, 8712685031 సంప్రదించాలని తెలిపారు.

# ఏటూరు నాగారం ను మరో గంగదేవిపల్లిని చేసే వరకు నిద్రపోను

### బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీనర్సింహరావు

ఏటూరునాగారం, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం గ్రామాన్ని మరో గంగదేవిపల్లి చేసేవరకు నిద్రపోనని బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మీనర్సింహరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 6వ వార్డులో ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే అనేక సమస్యలు గుర్తించామన్నారు. వాటిని ప్రజలు మా దృష్టి తీసుకురావడంతో వాటిని నమోదు చేసుకొని





సర్పంచ్ గా ఎన్నికైన వెంటనే పనులు మొదలు పెడుతామన్నారు. ఏ వార్డులోనైనా అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతేకాకుండా నిరుద్యోగుల సమస్యలు, వైద్య, విద్య మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక మైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీఇచ్చారు. ఓటర్లు తమను ఆదరిస్తున్నారని, తమకు మద్దతు తెలపడం మరింత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సునీల్, ఖాజా, మల్లారెడ్డి, వలిబాబా,నగేష్,రాంబాబు,కిరణ్, చంద్రబాబు,బోజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి భూక్య అరుణరాంసింగ్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 08,మేజర్ న్యూస్ (సూర్య): తనను ఆశీర్వ దించి గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్ ఘనపూర్ మండలం చంద్రుతండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య అరుణ రాం సింగ్ అన్నారు. సోమవారం చంద్రు తండా లోని వీధుల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అరుణ రాంసింగ్ మాట్లాడుతూ గ్రామస్తులు తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.అందరి కష్టసుఖల్లో పాలుపంచుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటానని అన్నారు. గ్రామస్తులు తన కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# వికాస్ హై స్కూల్ విద్యార్థులకు జిల్లాస్థాయి ర్యాంకులు




దామెర సూర్య(మేజర్ న్యూస్) : మండలంలోని వికాస్ హైస్కూల్ విద్యార్థులు అబాకస్,వేదిక్ మాథ్స్ లో శ్రీ చైతన్య స్కూల్లో విశ్వం ఎడ్యుకేషనల్ సొసైటీ వారు నిర్వహించిన అబాకస్ వేదిక్ మ్యాథ్ జూనియర్ లెవెల్ 1కు చెందిన అయాన్ విజువలైజేషన్ లో ప్రథమ స్థాయి బహుమతి ని సాధొంచాడు. లెవెల్-3 లోఅక్షిత్ ప్రథమ స్థాయి లో నిలిచాడు.వైష్ణవి జూనియర్ లెవెల్-1, సాకేత్ స్టార్ జూనియర్ లెవెల్-3 లో తృతీయబహుమతులు సాధొంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వీరిని అభినందించిన వారిలో వికాస్ హైస్కూల్ డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ అక్బర్ పాషా, అకాడమిక్ ఇంచార్జి యాకుబ్ పాషా, వైస్ ప్రిన్సిపల్ శరబందం అబాకస్ ట్రైనర్ ప్రణవి, విశ్వం ఎడ్యుకేషనల్ సొసైటీ మేనేజర్ ప్రశాంత్ ఉన్నారు.

# ప్రచారం నేడు ఉదయం 11 గంటలకు నిలిపివేయాలి

### ఎంసీసీ నోడల్ అధికారి వేంకటేశ్వర్ రావు

రేగొండ, డిసెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో, అభ్యర్థులు ప్రచారం నేడు (మంగళవారం) ఉదయం 11 గంటలకు నిలిపివేయాలని ఎంసీసీ నోడల్ అధికారి ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఎంపిడిఒ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ఆచార నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలింగ్కు 44 గంటల ముందు నుంచి ప్రచారం పూర్తిగా ఆగాల్సిన కట్టుబాటున, మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు ఉదయం 11 గంటలకు ప్రచారం పూర్తిగా ఆగేలా చూడాలని స్పష్టం చేశారు. అలాగే, ఎంసీసీ పరిధిలో పనిచేస్తున్న అన్ని ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు అప్రమత్తంగా ఉండి, నియమావళి ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారి సూచించారు. అభ్యర్థులు, పార్టీలు, స్థానిక ప్రజలు ఎన్నికలు శాంతియుతంగా, నిష్పాక్షికంగా జరిగేలా నియమాలను గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



వరంగల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో మొదటి విడత 3వ ర్యాండమైజేషన్, రెండవ విడత 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పి ఓ., ఓ.పీ.ఓ ల ర్యాండమైజేషన్ నిర్వహించారు. సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా ఎన్నికల ఖర్చుల పరిశీలకులు సునయన చౌహాన్, నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని మొదటి విడత లో పర్వతగిరి, వర్ధన్నపేట ,రాయపర్తి, రెండవ విడతలో గీసుగొండ, దుగ్గొండి, నల్లబెల్లి, సంగెం మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, పి.ఓ., ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు 731 వార్డు స్థానాలకు, రెండవ విడత లో 114 గ్రామ పంచాయతీలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ.,లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు. ఇందులో మొదటి విడతలో 1975 లో పి.ఓ.877, ఓ పి.ఓ లు 1098 పోలింగ్ సిబ్బందిని, రెండవ విడతలో 2568 లో పి ఓ.1181లు, ఓ పి ఓ లు గా 1387 పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, డీఈవో రంగయ్య నాయుడు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి నిర్మల పాల్గొన్నారు.

# ఓటర్లు తమ విలువైన ఓటును పోలింగ్ రోజున తప్పకుండా వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### 11 ,14 ,17 తేదీలో స్థానిక సెలవు

వరంగల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో డిసెంబర్ 11, 14, 17 వ తేదీలలో మూడు దశలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఆయా తేదీలలో స్థానిక సెలవు గా ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు , కలెక్టర్ కు దత్తత చేయబడిన అధికారాల మేరకు జిల్లాలో సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల స్థానాలకు పోలింగ్ జరుగు ఆయా ప్రదేశాలలో వివిధ ప్రభుత్వ, ఉద్యోగులకు సాధారణ సెలవు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్




ఆదేశించారు.కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల కోసం ఉపయోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థ భవనాలు, ఇతర భవనాల మొదలైన వాటికి పోలింగ్ రోజు, ముందు రోజు, అంటే మొదటి విడతలో ఈ నెల 10, 11 వ తేదీల్లో, రెండో విడతలో ఈ నెల 13, 14 తేదీల్లో, మూడవ విడతలో ఈ నెల 16, 17 తేదీల్లో స్థానిక సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

### నియమావళి ప్రకారం విధులు నిర్వర్తించాలి

### పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 08 మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికల గ్రాస్రూట్ స్థాయిలో జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ విధులు, ఓట్ల లెక్కింపు విధానాలపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి నిర్వహించిన శిక్షణా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులు విధులు అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రతి చర్యను నిశితంగా పరిశీలించాలనీ, ఏ పరిస్థితుల్లోనూ పోలింగ్ నిర్వహణలో జోక్యం చేసుకోకూడదని ఆయన





సూచించారు. నియమావళి ప్రకారం తమ విధులను కచ్చితంగా నిర్వర్తించి, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనిస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. 28 అంశాలతో కూడిన నివేదికను సీల్ కవర్ లో అందచేయాలని ఆయన తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర అత్యంత ముఖ్యమని చెప్పారు. 52 మంది సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలింగ్ లోకేషన్ల వారిగా సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో గమనించిన అంశాలపై మైక్రో అబ్సర్వర్లు సీల్ కవర్ లో నివేదిక అందచేయాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైక్రో అబ్సర్వర్లు విదులపై అవగహన. కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యయ పరిశీలకులు రవి, డిపిఓ శ్రీలత, ఎల్డిఎం తిరుపతి, డీఈఓ రాజేందర్, మాస్టర్ ట్రైనర్లు ఎం రామయ్య, ఎన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు






సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారి మీ ముందుకు వచ్చాం

# ఆశీర్వదించి గెలిపించండి






**గణపురం,రూరల్ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:** మండల కేంద్రంలో గౌడ సోదరుల వందల ఏళ్ల ఆకాంక్ష శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించే బాధ్యత మాదేనని గణపురం మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని గ్రామపంచాయతీ ఎన్ని కల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుం టామని తొలిసారి పోటీ చేస్తున్న తమను సర్పంచ్ గా ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గతంలో అధికా రంలో ఉన్న నాయకులు పదవులు అనుభవించిన వారు ఎవరు రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించలేదని గౌడ సోదరుల ఆకాంక్ష నెరవేర్చేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు ఆశీస్సులతో 50 లక్షలతో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు.







గౌడ సోదరులారా ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం బాధ్యత మాదే

గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కండి

భారీ మెజారిటీతో గెలిపిస్తే నిస్వార్థ సేవ చేస్తాం

ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

గణపురం సర్పంచ్ పదవిని సత్తన్నకు బహుమతిగా ఇవ్వాలి

కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని కట్కూరి రాధిక శ్రీనివాస్

మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం

మహిళల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





మండల కేంద్రంలో ప్రజల స్పందన బాగుందని గణపురం అభివృద్ధిని ఆకాంక్షించేవారు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాధిక శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు.






# యూరియా నిల్వలు ప్రతి మండలంలో
# అందుబాటులో ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి మండలంలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లో వ్యవసాయ శాఖ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుత యాసంగి 2025-26 పంటకాలానికి సంబంధించి పంటల సరళి విత్తనాలు, ఎరువుల లభ్యత, అమ్మకాలపై సమీక్షించారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట 26,510 ఎకరాలు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు 6,877 ఎకరాలలో మరియు వరి నారుమల్లు 11,500 ఎకరాలలో సాగులో ఉన్న యాసంగి పంటకాలానికి సంబంధించి అన్ని రకాల విత్తనాలు అందుబా టులో ఉన్నట్లు తెలిపారు. యాసంగి పంటకాలంలో వరి 1,15,200 ఎకరాలలో సాగు అంచనా అందుకు అవసరమైన వరి విత్తనాలు 23,040 క్వింటాళ్ళు, మొక్కజొన్న 1,08,500 ఎకరాలలో సాగు అంచనా మరియు అందుకు అవసరమైన 8680 క్వింటాళ్ళ విత్తనాలు అందుబాటులో కలవని అన్నారు. యాసంగి పంట కాలానికి సంబంధించి అక్టోబర్ 2025 నుండి ఇప్పటివరకు 12,719 మెట్రిక్ టన్నుల యూరియా వరంగల్ జిల్లాకు సరఫరా చేయడం జరిగినదని, ఇందులో మార్కెఫెడ్ ద్వారా 4240 మెట్రిక్ టన్నుల, ప్రైవేటు డీలర్ల ద్వారా 4819 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం మార్క్ఫెడ్ వద్ద 3660 మెట్రిక్ టన్నులు



సొసైటీల వద్ద 498 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డివిజన్ల వద్ద 266 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.విత్తనాలు ,ఎరువుల విక్రయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, కల్తీ విత్తనాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, యూరియా నిల్వలు ప్రతి మండలంలో అందుబాటులో ఉండాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవకై నేను సైతం అంటున్న మందపురం రాణి అనిల్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): గ్రామాభివృద్ధికి నేను సైతం అంటున్న స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మందపురం రాణి అనిల్. సోమవారం గ్రామంలోని పలు వాడల్లో ఆమె ప్రచారం నిర్వహించి గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను గెలిపిస్తే గ్రామంలోని వీధిదీపాల సమస్య లేకుండా చేస్తానని,అంతర్గత సీసీ రోడ్లు ,డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపడుతానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రస్తుతం ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి స్థానిక ఎమ్మెల్యే కడియం సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధి చేస్తానని తెలిపారు.కావున గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మందపురం అనిల్ గౌడ్, మందపురం ఎల్లగౌడ్,కత్తుల కట్టయ్య, కత్తుల మల్లయ్య,దైద ఇలిషన్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం గా పనిచేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్
### వివిధ విభాగాలకు చెందిన 96 ఫిర్యాదుల స్వీకరణ




వరంగల్ టౌన్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం గా అధికారులు పని చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్)కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రవీందర్ ,సమ్మయ్య, టి ఓ రామకృష్ణ హెచ్ ఓ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మార్గదర్శకాలు తప్పక పాటించాలి

### ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి
### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్
### రెండవ విడత పోలింగ్ సన్నద్ధతపై అధికారులకు శిక్షణ



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 8 (మేజర్ న్యూస్): రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటిస్తూ ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరపాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సూచించారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు, ఏపీఓలు) సోమవారం మల్లంపల్లి, ములుగు జెడ్పీ హెచ్ఎస్ లలో వేరు వేరుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికా



రులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది. ఈ



పోలింగ్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు. అనంతరం ఎంపిడిఓ వెంకటాపూర్ కార్యాలయం లో బ్యాలెట్ పేపర్ లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఆర్.ఓ.లు, ఏఆర్ఓలు, పి.ఓ.లు, ఏపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కులాభివృద్ధికి కృషి

## పెరిక కుల రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్‌కుమార్

వరంగల్ టౌన్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: పెరిక కులాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలంగాణ పెరిక కుల సంఘం (766/2014) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్‌కుమార్ అన్నారు. వరంగల్లోని ఎమ్మెకె నాయుడు కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన పెరిక కుల వెబ్సైట్ ప్రారంభం, సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కోకాపేటలో రెండు ఎకరాల స్థలంలో తెలంగాణ పెరికకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణం అవుతున్నదని, రాష్ట్రంలో మరే కుల సంఘం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవనం నిర్మించుకోలేదని, ఆ ఘనత పెరికకుల సంఘానికి దక్కుతున్నదని చెప్పారు. ఎల్బీనగర్ ప్రాంతంలో బాలికల కోసం ప్రత్యేక వసతిగృహం నిర్మిస్తున్నామని, పెరికకుల పరపతి సంఘం ఆధ్వర్యంలో నాలుగు కోట్ల రూపాయల టర్నోవర్తో ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందిస్తున్నామని, పెరిక సంక్షేమ సమితి ద్వారా కోటి రూపాయల నిధితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 35 అనుబంధ సంఘాల ద్వారా రాష్ట్రంలోని ప్రతి పెరిక బిడ్డ ఆలనా పాలనా చూసే ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. ఈ సమావేశంలో పెరిక కుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మద్దాలింగయ్య , మాజీ అధ్యక్షు శ్రీరామ్ దయానంద్ , చింతం సదానందం, అల్లం నాగరాజు, బరుపాటి గోపి, బెడిద వీరన్న, నలివెల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెరిక కుల వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అల్లం రాజేశ్ వర్మ పెరిక కుల వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అల్లం రాజేశ్ వర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు విజయ్కుమార్ ప్రకటించారు. రాష్ట్ర, జిల్లా పెరిక కుల నాయకులు, పెరిక కులస్థులు అల్లం రాజేశ్ వర్మను ఘనంగా సన్మానించారు.






# పిఎంఎవై పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు

# నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలి



### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

### పైడిపల్లి , దేశాయిపేట, తిమ్మాపూర్, దూప కుంట ప్రాంతాల్లో రెండు పడక గదుల ఇళ్ల పరిశీలన

వరంగల్ టౌన్, డిసెంబర్ 8 ,మేజర్ న్యూస్ సూర్య: పిఎంఎవై పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ లోని పైడిపల్లి, దేశాయిపేట, తిమ్మాపూర్, దూపకుంట ప్రాంతాల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పి ఎం ఆవాస్ యోజన (పి ఎం ఏ వై ) పథకం లో భాగం గా ఆన్ లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల అధికారులు సూచించిన పారామీటర్ ల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల లో శుభ్రత తో పాటు నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, వంటి మౌలిక ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో బల్దియా సి ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి ఆర్, బి ఈఈ రాజేందర్, ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్ డి ఓ సుమా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ లు సంతోష్ బాబు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం


### గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు బాలమాయ దేవి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వరంగల్ డిఆర్డిఓ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం




వరంగల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల వరంగల్ జిల్లా పరిశీలకులు బాలమాయదేవి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా సోమవారం వరంగల్ డిఆర్డిఓ సమావేశం మందిరంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి బాలమాయ దేవి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల సంఘానికి సూక్ష్మ పరిశీలకులు కన్నుల వంటి వారని, వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని తెలిపారు. ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి సూక్ష్మ పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టను అందజేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నరసింహమూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజు, ఇతర అధికారులు, మైక్రోఅబ్సర్వర్లు పాల్గొన్నారు.

## అబ్జర్వేషన్ రిజిస్టర్లు తనిఖీ



గీసుగొండ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఫేజ్-ఐఐ ఎన్నికల వ్యయ పర్యవేక్షణలో భాగంగా, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సునాయన చౌహాన్ సోమవారం గీసుగొండ మండలంలో షాడో ఆబ్జర్వేషన్ రిజిస్టర్లు (ఎస్ఓఆర్ఎస్)పై మొదటి విడత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు నిర్వహిస్తున్న రిజిస్టర్లలో నమోదైన వివరాలను పరిశీలించి, నమోదు ప్రక్రియను సక్రమంగా కొనసాగించేందుకు అవసరమైన సూచనలు అందించారు .ఎన్నికల వ్యయ నిర్వహణలో పారదర్శకత, ఆధారపూర్వక నమోదు, సమయానుకూల అప్డేట్స్ పాటించాల్సిన ప్రాముఖ్యతను అబ్జర్వర్ మరోసారి స్పష్టం చేశారు.జిల్లాలో ఫేజ్-ఐఐ ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కార్యక్రమాలు షెడ్యూల్కు అనుగుణంగా సజావుగా కొనసాగుతున్నాయని అబ్జర్వర్ తెలిపారు.

# మొదటి విడత మండలాల్లో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి



హనుమకొండ, డిసెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 11న జిల్లాలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించే భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో పోలింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలు నుండి భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ ఎంపీడీవోలతో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ప్రిసైడింగ్ అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం, పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, గ్రామపంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, బడ్జెట్, తదితర అంశాలను భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ ఎంపీడీవోలు వీరేశం, విజయ్ కుమార్, బాబు లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఈ నెల 11న జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ ఏర్పాట్లపై ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కోసం ఈ మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద కౌంటర్లు, టెంట్లు, సైన్ బోర్డులు, పోలింగ్ జరిగే 11వ తేదీన పోలింగ్ కేంద్రాలలో నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద టీవోటీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ ను సరి చూసుకోవాలన్నారు.

**శిక్షణకు హాజరు కాని ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ**

ఆయా మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నిర్వహించిన శిక్షణకు హాజరు కాని ప్రిసైడింగ్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు ప్రిసైడింగ్ అధికారులుగా కేటాయించబడి శిక్షణ కార్యక్రమానికి పలువురు హాజరు కాకపోవడంపై షోకాజ్ నోటీస్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావే శంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల ప్రత్యేక అధికారులు అనసూయ, శ్రీనివాసులు, నరసింహస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యత ఉత్పత్తిని మెరుగుపరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మిల్లెట్ ఆహార పదార్థాల స్టాల్ పరిశీలన

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 08 మేజర్ న్యూస్: ఉత్పత్తి నాణ్యతను మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెల్పూర్ మిల్లెట్ ఆహార పదార్థాల స్టాల్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాల్ నిర్వహకులు ఉమాదేవి, లావణ్యలను ఆహార పదార్థాలు విక్రయాలు ప్రస్తుత స్థితి, వినియోగదారుల స్పందన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో, ఉత్పత్తి నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు మార్కెటింగ్ ప్రత్యేక దృష్టి సారించాలని, వ్యాపార అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. స్వచ్ఛమైన ఆహారం ఆరోగ్యకర జీవనం లక్ష్యంగా మిల్లెట్ ఉత్పత్తులను మరింత మందికి చేరేలా చర్యలు




తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# వంద శాతం ఓటింగ్ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 8 ,మేజర్ న్యూస్ సూర్య: ఓటరు గుర్తింపు కార్డు (ఓటరు ఐడి) ఒక్కటే ప్రధానం కాదని ఎన్నికల సంఘం సూచించిన వివిధ రకాల 18 కార్డులను చూపించి కూడా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.గత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జరిగిన మూడు విడత ల ఎన్నికల్లో 90.14 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలని తెలిపారు. ఆధార్ కార్డు, పీహెచ్ఈచ్ ఫోటో ఐడెంటిటీగా ఉపయోగించుకోవ చ్చునన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ , రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలో ఉద్యోగులకు జారీ చేసిన ఐడెంటిటీ కార్డులు, బ్యాంకులు, కోఆపరేటివ్ సంస్థలు ఉద్యోగులకు ఇచ్చే ఫోటో సహిత ఐడెంటిటీ కార్డులు ఆరోగ్య పథకం (హెల్త్ కార్డు),ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద జారీ చేసిన కార్డులు, జాతీయ జనాభా నమోదు, భారత రెజిస్ట్రార్ జనరల్ చేసిఇచ్చే ఐడెంటిటీ పత్రాలు, ఎంఎన్ఆర్ఈజీఏ లో పనిచేసే కార్మికులకు ఇచ్చే కార్డు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన ఆరోగ్య బీమా పథకం కార్డు, మాజీ సైనికోద్యోగుల పింఛను పుస్తకం, పింఛను చెల్లింపు ఉత్తర్వు, మాజీ సైనికోద్యోగుల వితంతు వారిపై ఆధారపడినటువంటి వారి చెందిన ధృవపత్రాలు, వృద్ధుల పింఛను ఉత్తరువు ఫోటోతో కూడిన వితంతు పింఛను ఉత్తరువులు వంటి ఫోటోతో కూడిన పింఛను పత్రాలు, ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలకు శాసన సభశాసన మండలి సచివాలయం జారీ చేసినటువంటి ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన రేషను కార్డు, ప్రాధికారమివ్వబడినటువంటి అధికారిచే జారీచేసినటువంటి ఫోటోతో కూడిన ఎస్.సి.ఎస్ .టి, బి.సి ధృవపత్రం, ఫోటోతో కూడిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపు కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్సు ,ఫోటోతో కూడిన వికలాంగ ధృవపత్రం పార్లమెంటు సభ్యులకు లోక్ సభ, రాజ్యసభ సచివాలయం జారీచేసిన ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు ఫోటోతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు వీటితో పాటు ఆన్లైన్ లో కూడా వెబ్ సైట్ నుండి కూడా ఓటరు స్లిప్ ని డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 08 మేజర్ న్యూస్: జిల్లాలో వరి కోతలు ముమ్మ రంగా జరుగుతున్న నేపథ్యం లో కొనుగోలు కేంద్రాలకు ధా న్యం అధికంగా వచ్చే అవకా శం ఉంటుందని కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, సంబం ధిత విభాగాల సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పౌర సరఫరాలు, సహకార, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగినట్లు తెలి పారు.వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న సందర్భంగా రైతుల నుండి వరి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వరి రాబడి గరిష్ట స్థాయికి చేరుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ, ఆలస్యం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు కేంద్రాలకు తెస్తున్న వరిలో తేమ శాతం ప్రతిరోజు పరిశీలించి రిజిష్టర్ లో నమోదులు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీలు, తూకాలు, రిజిస్టర్లు ఇతర సామగ్రి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయండి

**గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**

**డబ్బులకు,మద్యానికి, తిండికి ఆశపడవద్దు**

**గ్రామానికి నిధులు రావాలన్న అధికార పార్టీతోనే సాధ్యం**

**గ్రామాలలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**మనం మారాలి... గ్రామలలో మార్పు రావాలి**

**ఆదరించండి... కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి**

**కోట్ల నిధులు తీసుకొస్తాం...**

**కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించండి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



సంగెం, డిసెంబర్ 08( మేజర్ న్యూస్ సూర్య ): గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలను పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్లుగా గెలిపించాలని గ్రామాల ఓటర్లను స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలంతాఎమ్మెల్యేకు



ఆహ్వానిస్తూ డప్పు చప్పుళ్ళ కోలాటాల ఆటపాటలతో డీజే పాటలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు శాలువలతో ఘనంగా సత్కరించి పుష్ప గుచ్చము ఇచ్చినారు సర్పంచ్ అభ్యర్థులు. ఎమ్మెల్యే రెండోవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నల్లబెల్లి నార్లవాయి ముమ్మిడివరం మొండ్రాయి గొల్లపల్లె పల్లార్ గూడ చింతలపల్లి వంజరపల్లి సంగెం కుంట పల్లి కృష్ణానగర్ పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే రేవూరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో మూడేళ్ల అధికారంలో ఉంటుందని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. మరో పార్టీ వ్యక్తిని గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉంటాయన్నారు. ఎన్నికల్లో ఇతర పార్టీలు ఇచ్చే మద్యం, డబ్బులకు, తిండికి ఆశపడి వాళ్ల చెప్పే మాయమాటలను నమ్మి ఓటు వేస్తే గ్రామాలకు అభివృద్ధి చెందవన్నారు. సీఎం రేవంతరెడ్డి రాష్ట్ర ప్రజలకు ఉచితంగా 200 యూనిట్ల కరెంట్, రైతుల వ్యవసాయానికి ఉచిత కరెంట్, సన్నబియ్యం పంపిణీ, కొత్తరేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లవంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,గ్రామాల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీబలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు,మహిళలకు ఉచిత బస్సు, 500లకే గ్యాస్,పథకాలు చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు.ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అవినీతిపరులు ఎన్ని నోట్లు ఇచ్చినా కూడా ఓట్లు వేయరని రేవూరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఎక్కడ అభివృద్ధి జరగలేదన్నారు కేవలం అవినీతి అక్రమాలు తప్ప ఆదర్శంగా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. సర్పంచి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామాల నాయకులు యువ నాయకులు కార్యకర్తలు మహిళలు వృద్ధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‘- 2025 లో మంత్రి సీతక్క తో కలిసి పాల్గొన్న నగర మేయర్



వరంగల్, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: రంగారెడ్డి జిల్లా కందుకూరు లోని ఫ్యూచర్ సిటీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తూన్న ‘తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క) తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ సమ్మిట్ యొక్క ఉద్దేశం సాధారణంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల పెంపు, పాలనలో నూతన విధానాలు, పట్టణ-గ్రామీణ అభివృద్ధి, ఇన్నోవేషన్, పరిశ్రమలు, స్టార్టప్ల వంటి రంగాలలో రాష్ట్ర పురోగతిని ప్రదర్శించడం మరియు భవిష్యత్ కార్యాచరణకు దారితీసే చర్చలను ప్రోత్సహించటం అని రాష్ట్రాన్ని అభివృద్ధి, పారిశ్రామికీకరణ, సాంకేతికత రంగాల్లో అగ్రస్థానంలో నిలిపే దిశగా ఒక బ్రాండ్ బిల్డింగ్



కార్యక్రమం అని పేర్కొన్నారు.



## మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట దంపతులు



మహాదేవపూర్. డిసెంబర్ 8.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని బేగుళూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆయన సతీమణి శైలజ లు దర్శించుకున్నారు. మల్లికార్జున స్వామి బోనాల జాతర సందర్బంగా ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి బోనం ఎత్తుకొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటి సభ్యులు పుట్ట దంపతులను శాలువాతో సన్మానించిన స్వామి వారి చిత్ర పటం అందజేశారు. ఆయన వెంట టి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ పద్మ,నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఓదెలు,రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, సుంకె మధు, రవి,ఓడేటి స్వప్న.తదితరులు వున్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు



తాడ్వాయి డిసెంబర్ 08మేజర్ : కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నార్లాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఏలుబాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాభివృద్ధి జరుగుతుంది అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ప్రతీ ఒక్క అభ్యర్థులను గెలిపించాలని కోరారు.టిఆర్ఎస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు నిమ్మల కొమరయ్య ,నిమ్మల నరసింగరావు,నిమ్మల లక్ష్మి , చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాండాల శ్రీను,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి,చీర్ల దుర్గయ్య ,ఆకుల సమ్మయ్య , తోలేం కృష్ణ,రెపాక సంతోష్ రెడ్డి , తోలెం సమ్మయ్య,మొక్క శ్రీను, నూనవత్ శ్రీను పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి



గీసుగొండ డిసెంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను మామునూరు ఏసిపి వెంకటేష్ పరిశీలించారు .వంచనగిరి, శాయంపేట,ఊకల్,మరియాపురం, కొన యమాకుల, గీసుగొండ, రాంపురం, మనుగొండలో ఏర్పాటుచేసిన కేంద్రాలను నిశితంగా పరిశీలించి సదుపాయాలపై ఆరాతీశారు కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన అన్నిరకాల సదుపాయాలు కల్పించాలని సూచించారు.ఆయనతో పాటు సీఐ డి.విశ్వేశ్వర్,ఎస్ఐ కుమార్ తదితరులు ఉన్నారు.

## అబాకస్ రాష్ట్ర సాయికి ఎంజీఎం పాఠశాల విద్యార్థిని ఎంపిక



గణపురం రూరల్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య:పరకాల సి,హెచ్,స్ గ్రౌండ్ లో జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.క్రుతిక శ్రీ మొదటి బహుమతి సాధించింది. ప్రఖ్యాత ఎన్జీవో సంస్థ విశ్వం ఎడ్యుటెక్ అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ వారు అంకగణిత సమస్యలను క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలు లేకుండా అవలీలగా సాధించడానికి అబాకస్ అనే పూసల చట్రం ద్వారా విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ప్రతి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారు. అందులో భాగంగా పి.క్రుతిక శ్రీ మొదటి బహుమతి సాధించి స్టేట్ లెవెల్ కు ఎంపికయ్యారు,ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్,ప్రిన్సిపల్ మధుకర్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



### సాదరంగా ఆహ్వానించి కండువా కప్పిన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం, డిసెంబర్ 7,మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని శివాపురం– గోగుపల్లి గ్రామాల నుండిశివాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఇతర నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు.శివాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీరాములు,పులిశ రమేష్,మొప్ప సురేష్, నూనె రవి తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం చెందడంతో మేము గ్రామంలో సర్పంచ్ ఎన్నికల కొరకు తిరిగిన సందర్భంగా గ్రామ ప్రజలు మమ్ములను నిలదీస్తున్న తీరును తట్టుకోలేక మనస్థాపానికి గురై బిఆర్ఎస్ పార్టీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు బడుగు బలహీన వర్గాల, పేద ప్రజలకు చేస్తున్న సహాయ సహకారాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రైతులను నట్టేట ముంచారని, 6గ్యారెంటీలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని,రైతుల, ప్రజల సంక్షేమ పథకాలు మళ్లీ అమల్లోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, శివాపురం– గోగుపల్లి కమిటీ అధ్యక్షులు ఏనుగుల మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఓటు వేయకుంటే ఇండ్లు రావనడం కాంగ్రెస్ మూర్ఖత్వం



### సర్కారు నిధులు తెచ్చే బాధ్యత మనదే

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓట్లు వేయకుంటే ఇందిరమ్మ ఇండ్లు రావనడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వమని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ గ్రామంలోని అభివృద్ధి నిధులను సర్కార్ నుంచి తెచ్చే బాధ్యత మనదేనన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వడం ప్రభుత్వం బాధ్యతని, ఇల్లు కూడా అర్హులైన పేదలకు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదేనని, నాయకుల జేబుల్లో నుంచి ఇవ్వడం లేదని ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్రం నుంచి గ్రామ పంచాయతీకి కావాల్సిన వాటాధనం వస్తుందన్నారు. కొందరి మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.

గ్రామంలో కేవలం అభివృద్ధి వైపు మాత్రమే పయణించడం జరుగుతుందని,ఉంగరం గుర్తుకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో సునీల్కుమార్, తాటి కృష్ణ, వలిబాబా, సునీల్కుమార్, గండెపల్లి నర్సయ్య, చిన్ని కృష్ణ, ఖాజాపాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

### అబాకస్ లో బిట్స్ విద్యార్థిని ప్రతిభపట్ల ఉపాధ్యాయుల హర్షం

### జోనల్ స్థాయిలో ఫస్ట్ ప్లేస్ లో నిలిచిన హన్షుజ

ములుగు, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు చదువుల్లో రాణించాలని, వివిధ రకాల పోటీ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుందని బిట్స్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గిరిగాని కవిత అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జోనల్ లెవెల్ 1 స్థాయిలో ఆదివారం నిర్వహించిన అబాకస్ పరీక్షల్లో ములుగులోని బిట్స్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని జె.హన్షుజ మొదటి స్థానంలో నిలిచింది. హన్మకొండ జిల్లా పరకాలలో జరిగిన పోటీల్లో 21పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా ములుగు బిట్స్ విద్యార్థిని మొదటి స్థానంలో నిలువడం పట్ల ప్రధానోపాధ్యాయురాలితోపాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కవిత మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు ఇతర యాక్టివిటీలలో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, దీని ద్వారా పోటీతత్వం పెరగడంతోపాటు శారీరక, మానసిక పరిపక్వత, స్నేహభావం పెంపొందుతుందన్నారు. సోమవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని హన్షుజకు సర్టిఫికెట్ అందజేయడంతోపాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశ్విని, మానస, తదితరులు పాల్గొన్నారు.





## గెలిపిస్తే గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

### బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పింగిళి ఉపేందర్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 08,మేజర్ న్యూస్ (సూర్య): తనను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పింగిళి ఉపేందర్ రెడ్డి అన్నారు.సోమవారం స్టేషన్ ఘనపూర్ మండలంలోని రంగరాయ గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని వీధుల్లోని అంతర్గత సీసీ రోడ్లు,త్రాగునీరు డ్రైనేజీ,వీధి దీపాల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలను ప్రక్షాళన చేస్తానని తెలిపారు.తన కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.



## విశ్వనాథపురం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### సర్పంచ్ అభ్యర్థి గుర్రపు యాదమ్మ ఎల్లయ్య



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలం విశ్వనాథపురం గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్రపు యాదమ్మ ఎల్లయ్య సోమవారం గ్రామంలోని వాడ వాడలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్య లు నెలకొని ఉన్నాయని తాను గ్రామాభివృద్ధికి సేవ చేయాలనే తపనతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.గ్రామస్తులు తనను ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహ కరంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.కావున గ్రామ ప్రజలు ఈ నెల 11 న జరిగే ఎన్నికల్లో తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు తమ అమూల్యమై న ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో గుర్రపు ఎల్లయ్య, కంజెర్ల అశోక్,దేవుడు రమేష్,గుర్రపు ఎల్లేశ్,కట్ట రమేష్,గుర్రపు యాదగిరి,పూంద్ర అనిత,కట్ట లావణ్య, బాషబోయిన ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 163 వ జాతీయ రహదారిపై బులెరో ద్విచక్ర వాహనం ఢీ ఒకరు మృతి



వాజేడు 8 మేజర్ న్యూస్ సూర్య; మండలం లోని పెద్దగొల్లగూడెం 163 వ జాతీయ రహదారిపై బులెరో మరియు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అక్కడ కక్కడే మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది స్థానిక ప్రజలు కథనం ప్రకారం వెంకటాపురానికి చెందిన బులెరో వాహనం నిత్యావసర సరుకుల తో ధర్మవరం వెళ్తున్న క్రమంలో అటుగా ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో గొల్లగూడెం గ్రామానికి చెందిన గొంది సాంబశివరావు 43 సం . మృతి చెందినట్లు తెలియ చేశారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఎన్నికల మార్గదర్శకాలు తప్పక పాటించాలి

### ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

### రెండవ విడత పోలింగ్ సన్నద్ధతపై అధికారులకు శిక్షణ



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 8 (మేజర్ న్యూస్): రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు పాటిస్తూ ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరపాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సూచించారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు (పీఓలు, ఏపీఓలు) సోమవారం మల్లంపల్లి, ములుగు జెడ్పిహెచ్ఎస్ లలో వేరు వేరుగా ఎన్నికల నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా ఎన్నికల ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు క్షుణ్ణంగా తెలుసుకుని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. మూడు విడతలుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండవ విడత పోలింగ్ ఈ నెల 14న జరగనుంది. ఈ పోలింగ్కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపాయాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు నోటా సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని అన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన అన్నారు. అనంతరం ఎంపిడిఓ వెంకటాపూర్ కార్యాలయం లో బ్యాలెట్ పేపర్ లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఆర్.ఓ.లు, ఏఆర్ఓలు, పి.ఓ.లు, ఏపిఓ లు తదితరులు పాల్గొన్నారు.





### ఆవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పనికర పరుశరాములు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘన పూర్ మండలం కోమటిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరి చిన సర్పంచ్ అభ్యర్థి పనికర పరుశరాములు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానన్నారు. గ్రామస్తులు తనను ఆశీర్వదించి ఈ నెల 11 న జరిగే ఎన్నికల్లో తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# నేతల ప్రసంగాలకు బలిపశువులు కావొద్దు

### విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజన్న

### సాయి ఈశ్వరాచారికి మృతికి కొవ్వొత్తులతో నివాళి



ములుగు, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య : యువత నాయకుల ఆవేశపూరిత ప్రసంగాలకు బలిపశువులు కావొద్దని, హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పంథాలో పోరాటం చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న పిలుపునిచ్చారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడిన సాయి ఈశ్వరాచారి చిత్రపటానికి సోమవారం సాయత్రం స్థానిక గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ ప్రభుత్వ హామీలు నెరవేరకపోవడంతో యువత ఆవేశానికి గురై ఆత్మహత్యకు పూనుకోవడం బాధాకరమని, హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ప్రసంగాలతో భావోద్వేగానికి గురికావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ములుగు మండల అధ్యక్షుడు కడివెండి వీరాచారి, కాగితపు శ్రీనివాస్, శ్రీలమంతుల నరసింహచారి, కందోజు భవన్ నారాయణ, బస్వోజు మహేష్, రమేష్, రేసోజు జ్ఞానేష్, రామగిరి శంకరాచారి, ఎర్రోజు రవీంద్ర చారి, నాగరాజు, విశ్వబ్రాహ్మణ సంఘం ములుగు మండల మహిళా అధ్యక్షురాలు గుంటోజు పావని, తదితరులు పాల్గొన్నారు.



# మీ బిడ్డనై వస్తున్నా ఆశీర్వదించండి గెలిపించండి

## - నాతల్లి నాకు జన్మనిస్తే.. కొడకండ్ల గడ్డ నాకు రాజకీయ జన్మనిచ్చింది..
## - ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా మీ ఓటు కొడకండ్ల ప్రగతికి మొదటి మెట్టు



కొడకండ్ల,డిసెంబర్ 08మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల గ్రామ అభివృద్ధి కోసం, గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ బిడ్డనై వస్తున్నా.. ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు.సోమవరం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని వివిధ కాలనీలలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఆడపడుచుకు పలకరించి బొట్టుపెట్టి కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. నాకు నా తల్లి జన్మనిస్తే కొడకండ్ల గ్రామం రాజకీయ జన్మనిచ్చిందని,ఈ గ్రామ ప్రజలు తనను సర్పంచ్ గా గెలిపిస్తే జిల్లాలోనే కొడకండ్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాదేనన్నారు. ఎక్కడ గ్రామ ప్రజలకు తలవంపులు తేకుండా మీరందరూ గర్వపడేలా పనిచేస్తానని అన్నారు. నిత్యం మీకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని అన్నారు.మీ అమూల్యమైన ఓటు కొడకండ్ల ప్రగతికి మొదటి మెట్టు కావాలని ఆకాంక్షించారు.అందుకే మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఆఖరి శ్వాస వరకు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మండల పార్టీ నాయకులు, మరియు ఏఎంసి డైరక్టర్లు, గ్రామ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## - ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి
## - తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్

దంతాలపల్లి,డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల బరిలో నిలిచే సర్పంచ్ వార్డ్ సభ్యులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో మద్యం,డబ్బు పంపిణీ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్లర్లు హింసాత్మక ఘటనలకు పాల్పడితే సహించేది లేదన్నారు.బరిలో నిలిచే అభ్యర్థులు ఎన్నికల నియమా వారి ప్రకారం ఖర్చు పెట్టాలని, ప్రచారం నిమిత్తం మైకు,వాహనానికి పర్మిషన్ తప్పకుండా తీసుకోవాలని, మత ప్రదేశాల్లో మీటింగ్ పెట్టరాదని, వాస్తవాలు తెలియకుండా ఒకరినొకరు సోషల్ మీడియాలో దూషించు కోకూడదని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడితే రౌడీషీటర్ కేసు నమోదు చేస్తామని,జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండాలని, పోలింగ్ బూత్ లో కూర్చునే ఏజెంట్ ఓటర్లు అందరూ తెలిసిన వ్యక్తినే ఏజెంట్గా కూర్చోబెట్టాలని అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి, తొర్రూరు సిఐ గణేష్,ఎంపీడీవో విజయ,స్థానిక ఎస్సై పిల్లల రాజు పాల్గొన్నారు.







# స్థానిక ఎన్నికలకు కోడ్ వర్తించదా..?



సంగెం, డిసెంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య) పకడ్బందీగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని జిల్లా అధికార యంత్రాంగం పదే పదే చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగుతూనే ఉంది. అధికారులు చెప్పడం వరకే కానీ, ఆచరణలో అమలు అవుతుందా లేదా అనేది పర్యవేక్షణ కరువైందని శిలాఫలకాల దిమ్మెలను చూస్తే తెలుస్తోంది. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలును అధికారులు తుంగలో తొక్కారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ముమ్మిడివరం గ్రామంతో పాటు పలు గ్రామాల పరిధిలో విచ్చలవిడిగా ఉన్న శిలాఫలకాల దిమ్మెలకు కోడ్ వర్తించదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. శిలాఫలకాలు ఓపెన్గానే కనిపిస్తున్నాయి. ఈ శిలాఫలకాలపై ఎమ్మెల్యేలు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో పాటు స్థానిక నాయకుల పేర్లు కనిపిస్తున్నాయి. ఇలాంటి శిలాఫలకాలు పలు గ్రామాలలో ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు.తొలుత ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు హడావిడి చేసిన అధికారులు.. ఫ్లెక్సీలను తొలగించి, నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడిగారు. కానీ శిలాఫలకాలపై మాత్రం దృష్టి సారించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బహిరంగంగా కనిపిస్తున్న శిలాఫలకాల దిమ్మెలకు ముసుగులు వేయాలని గ్రామస్తులతో పాటు పలువురు కోరుతున్నారు.

# వంగర గురుకులంలో సైబర్ భద్రత అవగాహన



భీమదేవరపల్లి, డిసెంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య): వంగర పీవీ రంగారావు బాలికల గురుకులంలో సోమవారం నిర్వహించిన సైబర్ భద్రతా అవగాహన కార్యక్రమం విద్యార్థినుల్లో చైతన్యం నింపింది. పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, మహిళలపై జరుగుతున్న సైబర్ వేధింపుల దృష్ట్యా బాలికలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ దివ్య సూచించారు. సున్నితమైన వయస్సులో ఉన్న విద్యార్థినులను లక్ష్యంగా చేసుకునే సైబర్ నేరగాళ్ల పనితీరును ఉదాహరణలతో వివరిస్తూ అపరిచితుల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింకులు, ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవడం ఎంత ప్రమాదకరమో వివరించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్‌కు సంబంధించిన వివిధ కేసులపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆఫ్రిన్ సుల్తానా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్రామా అభివృద్ధి నా బాధ్యత

## - వంగర సర్పంచ్ అభ్యర్థి స్వాతి వెంకటేష్



భీమదేవరపల్లి, డిసెంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిట్టంపల్లి స్వాతి వెంకటేష్ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను పలకరించి బొట్టు పెట్టి, కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. సర్పంచ్‌గా గెలుపుని సాధిస్తే వంగరను ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని స్వాతి వెంకటేష్ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు గర్వపడేలా అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ప్రచారంలో భాగంగా బోర్లు, మినీ వాటర్ ట్యాంకులు, వీధిదీపాలు, డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్ల విస్తరణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. నిరుపేద కుటుంబంలో మరణం సంభవించినప్పుడు 25 కిలోల బియ్యం పంపిణీ చేస్తామనే ప్రత్యేక హామీను కూడా ఆమె వెల్లడించారు. గ్రామంలో స్వాతి వెంకటేష్ ప్రచారం చురుగ్గా సాగుతుండగా, స్థానికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

# విద్యావంతురాలైన మహిళ ఇంటిని చక్కబెట్టినట్టే గ్రామాన్ని చక్కబెడుతుంది

- సుధారాణి ఉంగరం గుర్తుకుఓటేసి గెలిపించండి
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి నవీన్ రావు



నెల్లికుదురుడిసెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) పెద్దతండ బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి బానోత్ సుధారాణికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి నవీన్ రావు ఓటర్లను విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్ద తండలో సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని భారీ సంఖ్యలో హాజరైన మహిళలతో కొనసాగించారు. ఈ సందర్భంగా బిజెపిజిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూవిద్యావంతురాలైన అభ్యర్థిని ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే తండా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కోటగిరి రమేష్,నాయకులు నవీన్, కోటగిరి అశోక్,బానోత్ రమేష్,సురేష్,బాధావత్ రమేష్,అనిత,బాధవత్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. మెచరాజుపల్లిలో మాజీ ఎంపిపి 'ఎర్రబెల్లి'విస్తృత ప్రచారం ఇంటింటి ప్రచారంలోకత్తెర గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి : మెచరాజుపల్లి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తూర్పటి శంకరయ్య కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి గడపగడపకు తిరుగుతూ ఓటేయాలని అభ్యర్థించారు. మాధవి మాట్లాడుతూ.. గతంలో రెండు పర్యాయాలు సర్పంచ్ గా,ఒక్కసారి ఎంపిటిసి,ఎంపిపి గా పనిచేసి ఊరుకు ఉపకారం చేశామని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేపిస్తామని ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి శంకరయ్య,వార్డు అభ్యర్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కొడకండ్ల బస్టాండ్ పక్కనే వైన్స్

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన బస్టాండ్
- అబ్కారి శాఖ నిబంధనలు ఎక్కడ?
- అధికారుల స్పందన కోసం స్థానికుల డిమాండ్







కొడకండ్ల,డిసెంబర్08 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక వెలుగు వెలిగిన కొడకండ్ల ఉమ్మడి తాలూకగా పేరుగాంచినది. అలాంటి కొడకండ్ల నేడు బస్సులు రాక వెలవెలబోతూ, అసాంఘిక కార్యకలాపాలకు



అడ్డాగా మారిన వైనం బస్టాండ్ సమీపంలోనే వైన్స్ దుకాణం నడుస్తుండటం తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. నిత్యం మోడల్ స్కూల్ మరియుహైస్కూల్ కు, వెళ్లే వందలాది మంది విద్యార్థులు ప్రధాన రహదారీ సమీపంలో మద్యం దుకాణాలను నిషేధించాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నా,కొడకండ్లలోని మద్యం దుకాణానికి మాత్రం అవే నిబంధనలు వర్తించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎస్ టి హాస్టల్ కు దగ్గరగా వైన్స్ ఉండటంతో పిల్లలు చెడు అలవాట్లకు గురి అయ్యే అవకాశం ఉంది అని స్థానికులు వాపోతున్నారు. అలాగే ప్రతి గురువారం జరిగే వారసంతకు వచ్చే మహిళలు, ద్విచక్ర వాహనదారులకు సైతం ఇబ్బంది కి గురై, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఎల్,హెచ్,పి, ఎస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండు పరిసరాల్లో ఖాళీ సీసాలు పగలగొట్టి పడేయడం ప్రయాణికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన మండిపడ్డారు. ఒకసారి ప్రజా నిరసనలతో బస్టాండు సమీపము నుంచి వైన్స్ ను దూరంగా తరలించి,మళ్లీ వేరే ప్రదేశానికి తరలించే ప్రక్రియను,అధికారులు క్లారిటీ ఇవ్వాలని ప్రశ్నించారు. నిబంధనలు అందరికీ ఒకేలా అమలవ్వకపోవడమేనా? లేక ఎవరికైనా ప్రత్యేక మినహాయింపులున్నాయా?" అంటూ కొడకండ్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అప్కారీ శాఖ అధికారులు స్పందించి, బస్టాండ్ చుట్టుపక్కల వారి యొక్క మనోభావాలను గౌరవిస్తూ వైన్స్ షాప్‌ను బస్టాండ్ పరిసరాల నుంచి వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధి నా లక్ష్యం

- పెద్దపహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఐలయ్య





జనగామ ప్రతినిది, డిసెంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో పెద్దపహాడ్ గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఐలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదపాహాడు గ్రామ సర్పంచ్ గా ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, ప్రధానంగా అండర్ డ్రైనేజ్, తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్స్, కోతుల బెడద, చూస్తానని అన్నారు. అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

## గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

- పెద్దపహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బండ వెంకటేష్



జనగామ ప్రతినిది, డిసెంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో ఎల్లంల గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండ వెంకటేష్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పర చుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పెదపాహాడు గ్రామ సర్పంచ్ గా బ్యాట్ గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను



పరిష్కరిస్తానని, ప్రధానంగా అండర్ డ్రైనేజ్, తాగునీటి సమస్య, కమ్యూనిటీ హాల్స్, కోతుల బెడద, చూస్తానని అన్నారు. అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

## కొడకండ్ల లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



కొడకండ్ల, డిసెంబర్8 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల లోని ప్రభుత్వ ఎస్ సి బాలికల వసతి గృహాన్ని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహనికి సంబంధించిన విద్యార్థులు సిబ్బంది వివరాలను పలు రికార్డులను వంటగది మరుగుదొడ్లను పరిసర ప్రాంతాలను సైతం పరిశీలించి వసతిగృహం పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఎస్సీ బాలుల వసతి గృహం సైతం సందర్శించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు వారి యొక్క, కదలికలపై నిఘా ఉంచి లక్ష్యం వైపు సాగే విధంగా చూడాలని తెలియజేశారు అలాగే వేడి పదార్థాలు తాజా కూరగాయలు మెనూ ప్రకారం భోజనం వడ్డి ంచాలని తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి స్థానిక వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్, ఎంపీడీవో మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులు

# ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం

- అభివృద్ధి, సంక్షేమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
- మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది
- గ్రామ అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి
- గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలి
- ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి ఆగిపోతుంది
- అలోచించి ఓటు వేసి పని చేసే వారిని సర్పంచ్ గా ఎన్నుకోండి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపురం డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి కాంట్రాక్టర్లు, అధికారుల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి లింగాల ఘనపూరం జీడికల్ దేవుని చెరువు నింపి రామచంద్ర స్వామి పాదాలు కడగడం అదృష్టంగా భావిస్తున్నాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.లింగాల ఘనపూర్ మండలంలోని మాణిక్యపురం, కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, నవాబ్ పేట, కుందారం, నెల్లుట్ల, లింగాల ఘనపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేడని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9 రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు .గామ అభివృద్ధికి పాటుపడే వారినే సర్పంచ్ గా ఎన్నుకోవాలి.మాణిక్యపురం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయ్ భాస్కర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. విజయ్ భాస్కర్ ను సర్పంచ్ గా గెలిపిస్తే మాణిక్యపురం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రెండో విడతలో 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. గ్రామం ఎవరి ద్వారా అభివృద్ధి చెందుతుందో అలోచించి ఓటు వేయాలని కోరారు. కష్టకాలంలో అండగా వారినే గెలిపించాలి.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామ ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళ్లెం గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులు చేసే బాధ్యత నాదని దానికి గ్రామ ప్రజలు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏలే నిర్మల నరసింహా మూర్తి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కళ్లెం గ్రామ రైతులకు యాసంగిలో కూడా సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. 45లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం చేసుకున్నామని, సర్పంచ్ గా నిర్మలను గెలిపిస్తే 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కష్ట సుఖలలో అండగా ఉండే వారిని గెలిపించాలని కోరారు.ప్రభుత్వ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి గతంలో అధికారాన్ని అడ్డు పెట్టుకొని అవినీతి, దౌర్జన్యాలకు పాల్పడ్డారని అలాంటివారిని మళ్ళీ నమ్మి ఓటు వేస్తే ఊరు ఆగం అవుతుందని తెలిపారు. సిరిపురం గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చిటకోరు సంపత్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 5 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయాన్ని 5కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట తిరిగి కాంట్రాక్టర్ల వెంటపడి కాలువలు మారమ్మత్తు చేయించి జీడికల్ దేవుని చెరువు నింపి గోదావరి జలాలతో రాముల వారి పాదాలు కడగడం నా అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. జీడికల్ గ్రామంలో కోటి 50లక్షలు, ఆలయంలో కోటి 20లక్షలు, మొత్తం దాదాపు 3కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. జీడికల్ గ్రామాన్ని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండబోయిన రజిత రాములు గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుమ్మడివెల్లిని అభివృద్ధి చేసే బాధ్యత నాది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సుమలత ను సర్పంచ్ గా గెలిపిస్తే గుమ్మడివెల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధి చేసేందుకు ప్రతీ క్షణం తపన పడుతున్నారని తెలిపారు. ప్రజల కోసం కష్టపడే వ్యక్తిని ఎన్నుకుంటే ఊరు బాగుపడుతుందని తొందరపడి వేరే వాళ్లకు ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, మండల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్ అభ్యర్థి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి

### – బీఆర్ఎస్‌లో చేరిన చౌళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ





ఆత్మకూరు డిసెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథపెల్లి ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మంథపెల్లి మిరియా తదితరులతో కలిసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్‌కు స్వచ్ఛందంగా రాజీనామా చేశామని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ పల్లెల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేశారని వెల్లడించారు.పార్టీలో చేరిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి మంథపెల్లి ప్రసాద్,మిరియా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథపెల్లి సుధాకర్,యూత్ నాయకులు మంథపెల్లి వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.బిఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపిటిసి ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి బొమ్మగాని భాగ్య రవి గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 08 మేజర్ న్యూస్) లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం మరియు రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యం లో క్లబ్ అధ్యక్షుడు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక వీవర్స్ కాలనీ లోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో రక్తదాన శిభిరం నిర్వహించి 15 యూనిట్ల సేకరించి ఆరోగ్య బ్లడ్ బ్యాంకు హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పూర్వ రీజియన్ ఛైర్మెన్ శ్రీరామ్ శ్రీనివాస్ పాల్గొని అయ్యప్ప స్వామి దీక్షలో వుండి రక్తదానమ్ చేసిన అయ్యప్పలను అభినందిస్తసూ రక్తదానం నిజంగా ఒక వీరోచిత చర్య, దీనిని తరచుగా జీవిత బహుమతిగా అభివర్ణిస్తారు. రక్తం మనల్ని సజీవంగా ఉంచే ఒక ముఖ్యమైన అంశం, మరియు అత్యవసర సమయాల్లో లేదా తీవ్రమైన ఆరోగ్య పరిస్థితులలో, రక్తం అవసరం చాలా ముఖ్యం అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో కోశాధికారి దాసరి సుమన్, బొంతపల్లి నాగరాజు పాల్గొనగా అయ్యప్ప స్వాములు బేతి రాజు, బంతిని కిశోర్, ఆడెపు ఉత్తమ్ , సిహెచ్ . వినోద్ , మాచర్ల స్వామి, వంగ యుగేందర్,నరేందర్. కొంగరి మురళి, బిర్రు రవి, పళ్ళ కమల్ , ఎన్. రాజు, వై. వెంకటేష్ , ఉప్పెందర్ ,వేంకటేష్, జి. ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు బలాన్ని చేకూర్చండి

**- ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు**
**- యాసం సంధ్య ప్రచారంలో పాల్గొని ప్రచారం చేసిన ఎమ్మెల్సీ**
**- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**



నెల్లికుదురు డిసెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) ప్రజల కోసం ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్పార్టీకిప్రజలందరూ సహకరించి బలాన్ని చేకూర్చాలనిఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు.సోమవారం మండలంలోని నైనాల గ్రామంలోఎన్నికల ప్రచారంలో భాగంగాయాసం సంధ్యరమేష్ లతో కలిసి ఇంటింటి ప్రచారంచేస్తూమూడో నెంబర్ లోఉన్నబ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనిగ్రామస్తులను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూయాసం రమేష్ తండ్రి జీవితకాలంగ్రామస్తుల కోసం పాటుపడ్డారని, ఆయన తదనంతరంవారసత్వంగా గ్రామస్తుల కష్టసుఖాలు చూసుకోవడానికిపగలు రాత్రి అని తేడా లేకుండాఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉన్నారనిఅలాంటి వారిని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధినిరాటంకంగా సాగుతుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నఇచ్చిన హామీలు నెరవేర్చక నెరవేర్చిన పూర్తిస్థాయిలో అమలు కాక ప్రజలనుఇబ్బందులకు గురి చేస్తున్నారని,ప్రజల కోసంప్రశ్నించే గొంతుకు గా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిప్రజలకు అండగా ఉండేలా చూసుకుంటే,కాంగ్రెస్ మెడల్ వంచి పథకాలు అమలయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు.బిఆర్ఎస్ బలపరిచినసంధ్య రమేష్ బ్యాటు గుర్తుకు,బిఆర్ఎస్ వార్డు మెంబర్లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతోగెలిపించాలని కోరారు. వారితో ఉపేందర్ గౌడ్, బత్తిని నవీన్, పెరుమండ్ల సూరయ్య, ఆకుల మల్లేశం, గుట్టయ్య,



## ఎలాంటి అవకాశం లేకున్నా గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాము

**- బిజెపి సర్పంచ్ అభ్యర్థి రొయ్యల కళ్యాణి చంటి**
**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**



నెల్లికుదురు డిసెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) ఏ అవకాశం లేనప్పుడు గ్రామ సంక్షేమం కోసం ముందున్నామని, ఇప్పుడు గ్రామ అభివృద్ధి చేయడానికి అవకాశం వచ్చినప్పుడు గ్రామస్తులు సహకరించాలని బిజెపి సర్పంచ్ అభ్యర్థి రొయ్యల కళ్యాణి చంటి అన్నారు. సోమవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కళ్యాణి మాట్లాడుతూ ఎలాంటి అవకాశం లేనప్పుడుకూడ ఊరి కోసం ఆరు లక్షలు విలువ చేసే పది గుంటల భూమిని వదులుకున్నామని అలాంటిది శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ బరిలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన తననుఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గతంలో శ్రీరామగిరి నుండి వెంకటాపురం వెళ్లే మార్గమధ్యలో పక్కిరేణి వాగు దాటాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది అలాంటి వాగుకు బ్రిడ్జి సాంక్షన్ అవ్వడం జరిగిందని,ఆ బ్రిడ్జి వేయాలంటే మీ భూమి ఇవ్వాలని గ్రామస్తులు కోరగా మాకుటుంబాన్ని పోషించే 10 గుంటల భూమిని సైతం వదులుకున్నామని,బ్రిడ్జి కాంట్రాక్టర్ ఆ భూమికి 60 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని,ఊరు కోసం అవకాశం ఇస్తే 60,000 కూడాఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.గ్రామస్తులు సహకరించి గ్రామ అభివృద్ధి కోరుకొని ఉంగరం గుర్తుకుఓటు తననువేసి ప్రోత్సహించాలనిఅన్నారు.



## గ్రామా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కారుపోతుల సాయి దుర్గ-అనిల్**





దంతాలపల్లి,డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి కారుపోతుల సాయి దుర్గ - అనిల్ అన్నారు.సోమవారం ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఇంటింటికీ వెళ్లి మహిళలను పలకరించి బొట్టు పెట్టి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారం చేశారు.సర్పంచ్గా గెలుపుని సాధిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా తమ శక్తిమేర సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,మీ కష్టసుఖాల్లో పాలు పంచుకొని, గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తాము ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గందసరి లక్ష్మయ్య,కారుపోతుల జంపయ్య, దుబ్బాకుల సంపత్,రాచకొండ మధు,మంగి సంపత్, కొంపల్లి ఉమేష్,దూదేకుల యాకూబ్, వీరేశ్, కొంపల్లి ఉపేంద్ర,చిల్ల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు




కొత్తగూడ డిసెంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని వెలుబెల్లి గ్రామంలో ప్రజల ఆరోగ్య సదుపాయాల కోసం లయన్స్ క్లబ్ మానుకోట భేరా- డిస్ట్రిక్ట్ 320-ఏ ప్రత్యేకంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను పొందారు. కంటి చూపు తగ్గడం, దూరం-దగ్గర దృష్టి సమస్యలు, మంట, ఎండదెబ్బ వల్ల వచ్చే కంటి ఇబ్బందులు, వృద్ధుల్లో సాధారణంగా కనిపించే ముత్యబిందు వంటి సమస్యలను గుర్తించి, అవసరమైన మందులు, సూచనలు అందించారు. పరీక్షల్లో తీవ్రమైన సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేపిస్తామని వారు అన్నారు. ఆరోగ్య సదుపాయాలు దొరకని దూర ప్రాంతాల్లో ఇలాంటి మొబైల్ మెడికల్ సేవలు ఎంతో ఉపయోగకరమని గ్రామ పెద్దలు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఈ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. గ్రామ అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక మహిళా సంఘాలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి విజయవంతం చేశారు.గ్రామస్థులు ఈ సేవలను అందించిన లయన్స్ క్లబ్ సభ్యులకు, మరెంతో శ్రద్ధతో పరీక్షలు చేపించిన ఎం.ఎల్.హెచ్.పీ. తెరిస్సా కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రచారంలో గొడవ



దంతాలపల్లి,డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జెట్టి మహేశ్వరి - అజాద్ చంద్రశేఖర్ గెలుపు కోసం ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ చేపట్టిన ప్రచార సభలో గొడవ చోటుచేసుకుంది. ప్రచార సభలో ఎమ్మెల్యే మాట్లాడుతుండగా ఓ కార్యకర్త గొడవకు దిగాడు. ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాన్ని ఏకగ్రీవం చేద్దామని బరిలో నిలుచున్న ఓ వ్యక్తితో రు.13 లక్షలు ఒప్పందం కుదుర్చుకున్నారు. అంగీకార పత్రం కూడా రాసుకున్నారు. తీరా ఉపసంహరణ రోజు ఆ వ్యక్తి రావాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయం పై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తులను ప్రోత్సహించొద్దని అంటుండగా ఆ వ్యక్తి ఎమ్మెల్యే పై తిరగబడి నానా బూతులు తిట్టాడు.పోలీసులు అతన్ని అక్కడి నుండి తీసుకువెళ్లారు.

## రేపు సాయంత్రం నుంచి వైన్స్ బంద్




లింగాలఘణపురం డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : ఈ నెల 11న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రేపు సాయంత్రం 5 గంటల నుంచి 11వ తేదీ వరకు వైన్స్, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.లింగాలఘణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రేపు సాయంత్రం 5 గంటల నుంచి 11వ తేదీ వరకు వైన్స్, మూసివేయనున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఎంజెపి లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

- సైబర్ మోసాలకు హెల్ప్ లైన్ నెంబర్ 1930
- సైబర్ వలలో పడకుండా విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి
- పరకాల ఏసీపీ సతీష్ బాబు
- చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు చోటు ఇవ్వకూడదు
- సైబర్ క్రైమ్ నోడల్ ఆఫీసర్ ఏసిపి సదయ్య



ఆత్మకూరు డిసెంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలం గూడేప్పాడు లో గల మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో విద్యార్థుల కొరకు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఏ సి పి సతీష్ బాబు మరియు సైబర్ క్రైమ్ నోడల్ ఆఫీసర్ ఏ సి పి సదయ్య ఇరువురు మాట్లాడుతూ మరియు సైబర్ క్రైమ్ అంటే కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ పరికరాలను ఉపయోగించి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు అనగా హ్యాకింగ్, ఫిషింగ్ ,మాల్వేర్ దాడులు, గుర్తింపు దొంగతనం వంటి వాటికి పాల్పడుతున్నారు. ఇంకా వ్యక్తిగత మరియు సంస్థల ఆర్థిక దోపిడీ,సున్నితమైన డేటా దోపిడిలు చేస్తూ వ్యక్తిగత భద్రత కు ముప్పు కలిగిస్తున్నారు. డిజిటల్ మ్యాట్రీమోని సైట్స్, డిజిటల్ అరెస్టు వంటి మోసాలకు పాల్పడుతూ ఇటు ప్రజలను అటు ప్రభుత్వాలను మోసం చేస్తున్నారు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్ లో ఎవ్వరిని నమ్మకూడదని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఆర్థిక సమాచారం గోప్యంగా ఉంచుకోవాలన్నారు.ఇలాంటి సైబర్ మోసాలు మీ దృష్టికి వస్తే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ కమీషనరేట్ ఇన్స్పెక్టర్ గోపి, శాయంపేట సీఐ రంజిత్, దామెర ఎస్ ఐ అశోక్ మరియు పోలీసు బృందం, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తా

- ఎన్నికల్లో గెలిపించండి అభివృద్ధికి నిరంతర కృషి
- ఎనబవి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇట్టబోయిన బాలమణి



లింగాలఘణపురం డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : ఎనబవి గ్రామ పంచాయతీని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఇట్టబోయిన బాలమణి అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే పంచాయతీలో డ్రైనే జీల ఏర్పాటు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రజలకు అవసరమే కనీసం వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ శాఖ అద్యక్షులు ఇట్టబోయిన కనకయ్య మాట్లడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. ఈనెల 11న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రింగ్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ పొన్నం శ్రీనివాస్, లక్ష్మి, రాజు,ఎనబవి గ్రామ పంచాయతీ ప్రజలు, నాయకులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరిక



నల్లబెల్లి, డిసెంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య, స్థానిక ఎన్నికల్లో నల్లబెల్లి మండలం శని గరం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన, యాదవ సంఘం సొసైటీ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ వార్డు మెంబర్ పొన్నం రవి గౌడ్, మాజీ స్కూలు కమిటీ చైర్మన్ దండు రాజు, కుర్మిల్ల రాజు గార్లకు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ లు, ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. 420 హామీలు ఇచ్చి , 6 గ్యారంటీలతో గారడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అదేవిధంగా ఒక్క యూరియా బస్తా కోసం తెలంగాణ రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తమ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. .కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి అశోక్, కక్కెర్ల శోభన్, బసవ రాజుల భాస్కర్, నీలం సుధాకర్, కొలగని జంపయ్య, దండు శ్రీనివాస్, ఉట్కూరి రాజేందర్, ఉట్కూరి శ్రీనివాస్, బూర శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు పోలేపాక రాజు, మామిడి పల్లి రాజు, పూజారి రాజు, పూజారి రంజిత్, ఓరుగంటి రాజు తో పాటు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

- పెంబర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బండ్రు లావణ్య -సిద్ధులు





జనగామ ప్రతినిధి డిసెంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లాలో పెంబర్తి గ్రామాభివృద్ధి నా కర్తవ్యం అని గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా లావణ్య-సిద్ధులు అన్నారు. సోమవారం ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పెంబర్తి గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు సీసీ రోడ్లు, కోతుల బెడద, జాతీయ హైవేపై యూటర్న్ సమస్య, అండర్ డ్రైనేజ్, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తానని, అలాగే కంబాలకుంటను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానని హామీ ఇచ్చారు. అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

## కళ్లెం సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి ఏలె నిర్మల నర్సింహులు మూర్తి




లింగాలఘణపురం డిసెంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : కళ్లెం సర్పంచ్ గా గెలిపిస్తే అద్భుతంగా అభివృద్ధి చేస్తానని ఏలె నిర్మల నర్సింహులు మూర్తి అన్నారు. గ్రామంలో ప్రచారం చేస్తూ ఓటర్లకు అభయం ఇస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను గెలిపిస్తే ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీస్సులతో కళ్లెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని హామీలు ఇస్తున్నారు. సోమవారము ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు తనకు తెలుసునని వాటన్నిటి పరిష్కారం కోసం నేను కృషి చేస్తారని ప్రజలు నన్ను సర్పంచ్ గా ఎన్నుకుంటే ఐదేళ్లలో కళ్లెం గ్రామాన్ని జిల్లాలోని మోడ్రన్ పంచాయతీగా తీర్చిదిద్దుతానని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటేసి అధిక మెజారిటీతో గెలించగలరని ఆమె అన్నారు.ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, వార్డ్ మెంబెర్స్,ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## నమూనా ఎన్నికల పోలింగ్

తరిగొప్పుల డిసెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : స్థానిక పి ఎం ఎస్ ఆర్ ఐ జెడ్ పి హెచ్ ఎస్ తరిగొప్పుల పాఠశాలలో విద్యార్థుల కు నమూనా ఎన్నికల పోలింగ్ ను నిర్వహించారు విద్యార్థులకు సోమవారం రోజున అవగాహనా కార్యక్రమాన్ని కల్పించారు.ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరివేద మధుసూదన్ రెడ్డి ఎన్నికల సరళిని పరిశీలించి పిల్లల కు ఎన్నికల ప్రక్రియ, ఓటు విలువ పై అవగానకల్పించారు. అంతకు ముందు ఎన్నికల షెడ్యూలు విడుదల, నామినేషన్లు, కౌంటింగ్, పోలీస్ బందోబస్తూ లాంటి అన్ని ప్రక్రియలు పూర్తి చేశారు. అనంతరం గెలిచినా అభ్యర్థులచే ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో విజయ, ఎండి యూసుఫ్ పాషా, పద్మ, అమర్నాథ్, శ్రీనివాస్, నాగరాణి, అనిత, కవితశ్రీ, సుమలత, రవి, కుమారస్వామి, సంధ్య, ఖాజా, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీస్ సిబ్బంది

జనగామ టౌన్ డిసెంబర్ 8మేజర్ న్యూస్ సూర్య : రాబోయే ఎన్నికల నేపథ్యంలో డీసీపీ





రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్, , సీఐ సత్యనారాయణ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది కలిసి జనగాం చెక్‌పోస్ట్ వద్ద నకాబందీ మరియు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా, భద్రతగా సాగేందుకు ఈ తనిఖీలు చేపట్టారు. అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు మరియు ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే ఇతర నిషేధిత వస్తువుల రవాణాను అడ్డుకోవడం



కోసం వాహనాలను పూర్తిగా పరిశీలించారు. అలాగే ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) పాటింపు గురించి, ఎన్నికల సమయంలో పోలీసు తనిఖీలకు సహకరించే ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహనను కల్పించారు.

# బొల్లోనిపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## – సర్పంచ్ అభ్యర్థి బొల్లి లక్ష్మి



భీమదేవరపల్లి, డిసెంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య): బొల్లోనిపల్లి గ్రామ అభివృద్ధి తన కర్తవ్యమని గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి బొల్లి లక్ష్మి స్పష్టం చేశారు. సోమవారం గ్రామంలోని వాడవాడ తిరుగుతూ ఓటర్లను పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఫుట్‌బాల్ గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని గ్రామస్తులను ఆమె కోరారు. గ్రామంలో నీటివసతి, సీసీ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం, డ్రైనేజీల విస్తరణ, బోర్లు, మినీ ట్యాంకులు, వీధి లైట్లు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా బొల్లోనిపల్లిని తీర్చిదిద్దుతానని, వృద్ధులు, యువత, మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని ఆమె స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని బొల్లి లక్ష్మి తెలిపారు.

# ప్రభుత్వ అభివృద్ధి పథకాలు గ్రామాలలోకి చేరాలంటే గ్రామస్తులు సహకరించాలి

## – కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

## – ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్







నెల్లికుదురు డిసెంబర్ 8 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధిని పక్కదారి పట్టించకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గ్రామస్తులు అత్యధిక మెజారిటీతో గెలిపించిగ్రామ అభివృద్ధిని ప్రోత్సహించాలని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మేచరాజుపల్లిసర్పంచ్ అభ్యర్థిఉంగరం గుర్తు, ఎర్రబెల్లిగూడెం బొమ్మెర రమ అశోక్ బ్యాట్ గుర్తు,పెద్దతండాధరావత్ వసంత సేవాలాల్ కత్తెర గుర్తు,రత్తిరాంతండాగుగులోతు వినోద భాయ్ ఉంగరం గుర్తు, రామన్నగూడెంరావుల సతీష్ కత్తెర గుర్తు,రాజుల కొత్త పెల్లికొండ దామోదర్ రెడ్డి ఉంగరం గుర్తు,నైనాలజాగిరి వెంకటలక్ష్మియాక సాయిలు ఉంగరం గుర్తు, కాచికల్ఇట్టెలీలావతిదేవేందర్ రెడ్డి కత్తెర గుర్తు, నెల్లికుదురు పులి వెంకన్నఫుట్బాల్ గుర్తు,బ్రాహ్మణకొత్తపెల్లి పెరుమాండ్ల రాజు గౌడ్ బ్యాట్ గుర్తు, శ్రీరామగిరిమాధురి ప్రశాంత్ ఫుట్బాల్ గుర్తు, మునిగలవీడు బొల్లికొండచైతన్య నాగరాజు స్పానర్ గుర్తు,మదనతుర్తివేద మల్ల వెంకటమ్మ ఉంగరం గుర్తులకుఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ బలాన్ని బలగాన్ని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్, డిసిసిఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, మాజీజెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, కాసంలక్ష్మారెడ్డి, సతీష్,రంజిత్‌రెడ్డి, వెంకటేష్ రామారావు,దేవేందర్రావు,3వెంకటేశ్వర్లు, తుప్ప తురిరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి నా కర్తవ్యం

## – సిద్ధంకి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాడిపల్లి సుధాకర్



జనగామ ప్రతినిధి, డిసెంబర్ 8మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా సిద్ధంకి మండల గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని గ్రామపంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మాడిపల్లి సుధాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధంకి గ్రామ సర్పంచ్ గా కత్తెర గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలుపించగలరు అని కోరారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అదర్శ గ్రామంగా జిల్లాలో మొదటిగా ఉండేట్లు చూస్తానని అన్నారు. వృద్ధుల కోసం, యువతకోసం, మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ చేస్తానని అన్నారు.

# ఎన్నికలపై అవగాహన కల్పించిన ఎంపీడీవో





తరిగొప్పుల డిసెంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో లావణ్య అధ్యక్షతన సోమవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కల్పించారు జిల్లా ఎన్నికల పర్యవేక్షణాధికారి జయశ్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ నెల 14న నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్ధనా నియమావళిని పాటించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించొద్దని తెలిపారు. ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. వాహనాలు, మైక్ పర్మిషన్, ఇతర విషయాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. మండల తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సీఐ అబ్బయ్య, ఎస్సై శ్రీదేవి, వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.